**Andhra Jyothi**

# రెవెన్యూ శాఖలో 273 పోస్టులు

- **నీటి పారుదల శాఖలో 150 ఉద్యోగాలు**
- **యూపీఎస్సీ ద్వారా మరో 66 పోస్టులు**

హైదరాబాద్, సెప్టెంబరు 14(ఆంధ్రజ్యోతి): సాగునీటి పారుదల శాఖలో 150 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ) పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈమేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.శివశంకర్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. సాగునీటి పారుదల శాఖలో 150ఏఈఈ పోస్టులను భర్తీ చేసుకోవడానికి అనుమతించాలంటూ ఆశాఖ ప్రతిపాదనలను పంపించింది. దీనికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో పాటు సర్వే సెటిల్మెంట్‌లో ఖాళీగా ఉన్న 273 డిప్యూటీ సర్వేయర్ పోస్టుల భర్తీకి అనుమతిచ్చింది. అయితే ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) ద్వారా ప్రత్యక్ష ఎంపిక విధానంలో భర్తీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈమేరకు శాఖలో ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతలు, స్థానికత వంటి వివరాలను టీఎస్‌పీఎస్సీకి అందించాలని ఆయా శాఖలకు సూచించింది. కాగా, మెడికల్ ఆఫీసర్లు, ఫోర్‌మెన్, అసిస్టెంట్ లెజిస్లేటివ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఖాళీలరూపంలో 66పోస్టుల నియామకాలకు యూపీఎస్సీ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 29లోగా దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు www.upsc.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.